GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 205 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 16-01-2025 | పేజీలు : 3



## ఎకో టూరిజం హబ్‌ను ఏర్పాటు చేయండి

• కేంద్ర మంత్రికి శ్రీధర్ బాబు వినతి

**టి మీడియా,జనవరి 15,టి మీడియా,జనవరి 15,పెద్దపల్లి బ్యూరో :**

పెద్దపల్లి జిల్లాలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఎకో టూరిజం హబ్ ను ఏర్పాటు చేయాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర శకావత్ ను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. బుధవారం కేంద్రమంత్రిని కలిసి రామగిరి కోటను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించాలని కోరారు.త్రివేణి సంఘమంలో ఉన్న కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి పరచాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలో ఎకో టూరిజం హబ్ ను ప్రపంచంలోనే ప్రఖ్యాతి చెందేవిధంగా ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు.

## అసలు నిజం బయటపడింది

• బీజేపీ చీఫ్ జేపీ నడ్డా ఫైర్




3లో..

## ఎంపీ ధర్మపురికి మంత్రి తుమ్మల బహిరంగ లేఖ



2లో..

## పండువగా కనుమ సంబరాలు



3లో..

# కాంగ్రెస్ పార్టీకి కొత్త చిరునామా..

## ఇందిరా భవన్‌ను ప్రారంభించిన సోనియా

**టీ మీడియా ,జనవరి 15 ,ఢిల్లీ:**

దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ కొత్త ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించింది. పార్టీ కొత్త కార్యాలయాన్ని సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే కలసి ప్రారంభించారు. దీని తర్వాత, పార్టీ కొత్త చిరునామా 9%ూా% కోట్ల రోడ్‌గా మార్చింది. గతంలో కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం 24 అక్బర్ రోడ్‌లో ఉండేది. బుధవారం(జనవరి 15) కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్, పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ కాంగ్రెస్ కొత్త ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు పాల్గొన్నారు.పార్టీ కొత్త కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం రాహుల్ గాంధీ బీజేపీపై దాడికి దిగారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనే రాజకీయ సంస్థతో పోరాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు మన దేశంలోని ప్రతి సంస్థను స్వాధీనం చేసుకున్నాయని ఆరోపించారు. ఇప్పుడు మనం బీజేపీ, ఆర్ఎస్ఎస్, భారత రాష్ట్రాలతో పోరాడుతున్నామన్నారుఇదిలావుంటే, ఏఐసీసీ నూతన ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా మన్మోహన్ సింగ్ ఫొటోతో వెలిసిన పోస్టర్లు కలకలం సృష్టించారు. కొత్త ఏఐసీసీ ఆఫీస్‌కు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని





కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు డిమాండ్ చేశారు. కొత్త ఏఐసీసీ కార్యాలయం చుట్టూ ఫ్లెక్సీలు వేశారు. అయితే నూతన ఆఫీస్‌కు పార్టీ నాయకత్వం ఇందిరా భవన్‌గా పేరు పెట్టింది. ఇందిరా గాంధీ భవన్ పేరుతో ఉన్న ఈ భవనం ఆరు అంతస్తులు. ఈ భవనానికి పదిహేనేళ్ల క్రితం అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, నాటి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ డిసెంబర్ 2009లో శంకుస్థాపన చేశారు. ఈ భవనాన్ని పూర్తి చేయడానికి ఒకటిన్నర దశాబ్దం పట్టిందని కాంగ్రెస్ సభ్యులు చెబుతున్నారు.ఈ భవనంలో మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్,వంటి కాంగ్రెస్ పార్టీకి చెందిన అనుబంధ సంస్థల కార్యాలయాలు కూడా ఉంటాయి. 26 అక్బర్ రోడ్‌లో ఉన్న కాంగ్రెస్ సేవాదళ్ కార్యాలయాన్ని కూడా తీసుకురానున్నారు. పార్టీకి పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా కొత్త భవనాన్ని సిద్ధం చేసినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ తెలిపారు. ఇందులో పరిపాలనా, సంస్థాగత, వ్యూహాత్మక అవసరాలకు అనుగుణంగా ఆధునిక సౌకర్యాలు కల్పించామని తెలిపారు.

## 26వ తేదీన రైతు భరోసా

• సాగు చేయని భూముల గుర్తింపుకు గైడ్ లైన్స్

**టి మీడియా,జనవరి 15,హైదరాబాద్ బ్యూరో:**



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త కొత్త నిర్ణయాలు తీసుకుంటోంది. పలు అంశాలలో మార్పులు చేర్పులు చేస్తోంది ప్రభుత్వం. ఇప్పుడు తెలంగాణలో రైతు భరోసా స్కీమ్ అమలు కాబోతుంది. ఈనెల 26వ తేదీన ప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించగా, అందుకు మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లో ఈ పథకం అందించబోమని ప్రభుత్వం తేల్చి చెప్పింది. అయితే రైతు భరోసా పథకం పొందాలంటే భూమి సాగు ఉండాల్సి ఉంటుంది. సాగులో లేని భూములను రైతు భరోసా స్కీమ్ నుంచి పక్కనపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించింది.సాగు యోగ్యత లేని భూములకు రైతు భరోసా స్కీమ్‌లో సాయం అందించమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇదే విషయాన్ని మార్గదర్శకాల్లో కూడా పేర్కొంది. సాగుకు యోగ్యమైన భూములకు రైతు భరోసా కింద.. ఎకరానికి రూ.12 వేలు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సాగు చేసే ఎన్ని ఎకరాలకైనా రైతు భరోసా ఇస్తామని తెలిపారు. అయితే సాగు చేయని భూముల వివరాలను గ్రామ సభల్లో ప్రదర్శించాలని కలెక్టర్లను ఆదేశించింది.

**సాగు చేయని వాటిని ఇలా గుర్తిస్తారు..?**

రైతు భరోసా పథకం కింద సాగు చేసే ప్రతి భూములకు ప్రభుత్వం ఎకరాకు రూ.12 సాయం అందించనుంది. వ్యవసాయానికి యోగ్యం కాని భూములు, అంటే రాళ్లు, రప్పలు, గుట్టలు, రోడ్ల నిర్మాణంలో కోల్పోయిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, నాలా కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు చేసిన భూములు, పరిశ్రమలకు తీసుకున్న భూములు, రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన భూములకు రైతు భరోసా వర్తించదని గుర్తించుకోండి.వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలకు సంబంధించి.. రెవెన్యూ అధికారులు గ్రామాల వారీగా సమాచారాన్ని సేకరించి గ్రామ సభల ద్వారా ప్రజలకు వివరిస్తారు.సాగు యోగ్యత లేని భూములను గుర్తించేందుకు ఫీల్డ్? వెరిఫికేషన్? బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు సేకరిస్తారు. ఈ బృందంలో రెవెన్యూ, వ్యవసాయం, పంచాయతీరాజ్ అధికారులు ఇందులో ఉంటారు. సాగు చేయని భూములను గుర్తిస్తారు.పంచాయతీ కార్యదర్శి, ఏవోలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫీల్డ్? వెరిఫికేషన్ బృందం లీడర్స్?గా ఉంటారు. ఈ బృందంలో రెవెన్యూ విలేజ్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, ఆర్ఏ, ఏఈవోలు సభ్యులుగా ఉంటారు. జిల్లా కలెక్టర్ సారథ్యంలోని డీఏవోలు, ఎంపీడీవోలు తదితర ఉన్నతాధికారులు

ఈ బృందాలను పర్యవేక్షిస్తాయి. ఈ బృందాలుక్షేత్రస్థాయిలోపర్యటిస్తూనాన్అగ్రికల్చర్(వ్యవసాయేతర) భూములను గుర్తిస్తారు. సర్వే నెంబర్ల ఆధారంగా వివరాలు సేకరిస్తారు. ఆర్వోఆర్, పట్టాదారు పాస్?పుస్తకాల జాబితాను పరిశీలిస్తారు. భూ భారతి పోర్టల్ నుంచి జాబితా, విలేజ్? మ్యాప్, శాటిలైట్ మ్యాప్?ల ఆధారంగా పరిశీలిస్తారు. అన్నింటిని బేరీజు వేసి వ్యవసాయ యోగ్యంకాని భూముల జాబితాను రూపొందిస్తారు.అధికారులు రూపొందించే జాబితాలు తప్పనిసరిగా గ్రామ సభల ముందు పెడుతారు. ఇందులో ఆయా భూముల వివరాలను ప్రదర్శిస్తారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే కూడా పరిశీలిస్తారు. ఈ మొత్తం వివరాల సేకరణ ప్రక్రియపూర్తయిన తర్వాత గ్రామ సభ ఆమోదముద్ర వేస్తుంది.గ్రామాల వారీగా జాబితాలను గుర్తించి.. వ్యవసాయ యోగ్యంకాని భూముల పట్టికను ఫైనల్ చేస్తారు. ఈ భూములకు రైతు భరోసా అందించరని గుర్తించుకోండి.ఈ క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియ జనవరి 16 నుంచి ప్రారంభం కానుంది. జవరి 25లోపు ఈ ప్రక్రియను పూర్తి చేసి జనవరి 26 నుంచి రైతు భరోసా స్కీమ్ ను ప్రభుత్వం ప్రారంభించనుంది.



## ఆర్ఎస్ ఎస్ బాటలో బిఆర్ఎస్

• ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**టి మీడియా,జనవరి 15,న్యూ ఢిల్లీ :**

తెలంగాణలో బీఆర్ఆఎస్ , బీజేపీ వైఖరి ఒకేరకంగా ఉన్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఢిల్లీలో జరిగిన ఏఐసీసీ హెడ్ క్వార్టర్ కార్యాలయం ప్రారంభోత్సవానికి హాజరైన ఆయన అక్కడి మీడియాతో మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ అడుగు జాడల్లో వెళ్లేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పై బీజేపీ ఏ ఆరోపణలు చేస్తే తెలంగాణలో

3లో..

# హర్ హర్ మహాదేవ్

• నామస్మరణతో మార్మోగుతోన్న ప్రయాగ్‌రాజ్

• కుంభమేళాలో సరికొత్త రికార్డ్

**టీ మీడియా ,జనవరి 15 , ప్రయాగ్‌రాజ్:**

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాకు తెల్లవారుజామునుంచే భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ భక్త జనసంద్రాన్ని తలపిస్తోంది. మహాకుంభమేళాకు మూడో రోజు కూడా భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. త్రివేణి సంగమంలో భక్తుల పుణ్యస్నానాలు కొనసాగుతున్నాయి. నదీమతల్లికి హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు.భారీగా తరలివస్తున్న భక్తులతో త్రివేణి సంగమంలో ఆధ్యాత్మిక శోభ కొనసాగుతోంది. భక్తుల భజనలు, హర్ హర్ మహాదేవ్ నామస్మరణతో ప్రయాగ్‌రాజ్ మార్మోగుతోంది. మహాకుంభమేళాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యూపీ ప్రభుత్వం.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ ఏర్పాట్లు చేసింది. ఈ సారి మహా కుంభమేళాకు 40కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తోంది.ప్రపంచంలోనే అతిపెద్ద మతపరమైన ఆధ్యాత్మిక పండుగ మహా కుంభ్ ఈసారి సంగం నగరం ప్రయాగ్‌రాజ్‌లో ఘనంగా నిర్వహిస్తున్నారు. లక్షలాది సంవత్సరాల క్రితం కుంభం నుండి జారిన అమృతాన్ని వెతుక్కుంటూ గంగా-యమునా, అదృశ్య సరస్వతి ఒడ్డుకు భక్తులు గుంపులు గుంపులుగా పెద్ద ఎత్తున తరలి వస్తారు.



మకర సంక్రాంతి రోజున అంటే మంగళవారం(జనవరి 14)నాడు 3.5 కోట్ల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సంఖ్య నిజంగా ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎందుకంటే ప్రపంచంలోని 234 దేశాల్లో కేవలం 45 దేశాల్లో మాత్రమే 3.4 కోట్లకు పైగా జనాభా ఉంది.అంటే 189 దేశాల జనాభా కంటే పెద్ద జనసమూహం ఒకేసారి సామూహిక స్నానానికి సంగం నగరికి చేరుకుంది. ఇది దేవుని పట్ల ప్రజలకు ఉన్న నిజమైన విశ్వాసాన్ని తెలియజేస్తుంది. మకర సంక్రాంతి రోజున, భక్తులు గంగలో స్నానమాచరించిన వెంటనే, కుంభం నుండి



## కత్తులు దూసిన కోళ్లు-కోట్లలో బెట్టింగ్‌లు

• బరుల్లోనే సంక్రాంతి సందడి

• సినిమా సెట్టింగ్‌లను తలదన్నే రీతిలో ఏర్పాట్లు

**టి మీడియా,జనవరి 15,ఉభయ గోదావరి/కృష్ణా :**

సంక్రాంతిని పురస్కరించుకుని వరుసగా రెండోరోజు జోరుగా కోడిపందేలు సాగాయి. ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లో కోట్లాది రూపాయలు చేతులు మారాయి. సినీసెట్టింగ్‌లను తలదన్నే రీతిలో ఏర్పాట్లు, ఫ్లడ్‌లైట్ల వెలుగులో పోటీలు నిర్వహించారు. వీఐపీలు, మహిళలకు ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశారు. జూదంలోనూ కోట్లాది రూపాయలు చేతులు మారాయి.ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కోడి పందేల జోరు కొనసాగుతోంది. రాజమహేంద్రవరం శివారు పిడింగొయ్యి వద్ద రెండు పెద్దబరులు ఏర్పాటు చేసి పందేలు

మిగతా 3లో..

## ఎన్నికల వేళ కేజ్రీవాల్‌కు బిగ్ షాక్...

• లిక్కర్ కేసులో ఈడీ విచారణకు గ్రీన్ సిగ్నల్

**టీ మీడియా ,జనవరి 15 ,ఢిల్లీ:**



దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల హీట్ సెగలు రేపుతోంది. ఆప్.. బీజేపీ, కాంగ్రెస్ మధ్య హైవోల్టేజ్ డైలాగ్ వార్ నడుస్తోంది. గెలుపే లక్ష్యంగా మూడు పార్టీలు సరికొత్త ఎత్తుగడలతో ముందుకు సాగుతున్నాయి.. అయితే.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు మళ్లీ చిక్కులు ఎదురయ్యాయి. సరిగ్గా ఎన్నికలకు ముందు లిక్కర్ కేసు మళ్లీ కదలింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా విచారణకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కి బుధవారం అనుమతి ఇచ్చింది.అయితే.. ప్రజా ప్రతినిధుల్ని విచారించాలంటే ముందస్తుగా అనుమతి ఉండాలంటూ గత నవంబర్‌లో సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే అనుమతి కోసం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాకి చాన్నాళ్ల క్రితమే ఈడీ లేఖ రాసింది. దానిపై

మిగతా 3లో..

## కేటీఆర్‌కు బిగ్ షాక్

• సుప్రీంకోర్టులోనూ క్వాష్ పిటిషన్ కొట్టివేత

**టి మీడియా,జనవరి 15,ఢిల్లీ :**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఫార్ములా-ఈ కారు రేసుకు సంబంధించిన కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని తెలిపింది.

**కేటీఆర్ క్వాష్ పిటిషన్ కొట్టివేత**


ఏసీబీ నమోదు చేసిన కేసును క్వాష్



మిగతా 3లో..

## తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జీలు

**టి మీడియా,జనవరి 15,హైదరాబాద్ బ్యూరో:**



తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తులను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రాష్ట్రపతి కార్యాలయం బుధవారం ప్రకటన విడుదలచేసింది.. సీనియర్ న్యాయవాదులైన జస్టిస్ రేణుక యర, జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి, జస్టిస్ మధుసూదన్ రావును రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నియమించారు.. జస్టిస్ రేణుక యర, జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి, జస్టిస్ మధుసూదన్ రావు పేర్లను ఇటీవల సుప్రీంకోర్టు కొలిజియం సిఫార్సు చేయగా.. రాష్ట్రపతి ఆమోద ముద్రవేశారు.తెలంగాణ హైకోర్టుకు కొత్త జడ్జిల నియమించేందుకు సుప్రీంకోర్టు కొలీజియం జనవరి 11న సమావేశంలో ఈ నలుగురి పేర్లను ఫైనల్ చేసింది.. అనంతరం కొలీజియం రాష్ట్రపతి సిఫార్సు చేసినట్లు ప్రకటనలో తెలిపింది..తెలంగాణ హైకోర్టు కొత్త న్యాయమూర్తులుగా జస్టిస్ రేణుక యర, జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి, జస్టిస్ మధుసూదన్ రావు నియామకం పట్ల.. పలువురు కొత్తగా నియామకం అయిన జడ్జీలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎంపీ ధర్మపురి అరవింద్‌కి మంత్రి తుమ్మల బహిరంగ లేఖ

**(టి మీడియా,జనవరి 15,హైదరాబాద్ బ్యూరో:)**

నిజామాబాద్ లోక్ సభ సభ్యుడు శ్రీ ధర్మపురి అరవింద్ గారికి..

విషయం :

నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించిన సందర్భంగా నాపై మీరు చేసిన అనుచిత వ్యాఖ్యలపట్ల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ...

ధర్మపురి అరవింద్ గారూ...

నిజామాబాద్ రైతుల సుదీర్ఘ పోరాటం, చిరకాల నిరీక్షణ తర్వాత కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగానే కాక, ఒక రైతుగా నాకు ఎంతో ఆనందాన్ని కలిగించిన అంశం ఇది. ఈ సందర్భంగా... పార్టీ, ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశాను.ఈ సందర్భంగానా రాజకీయ జీవితం గురించి మీరు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం...ఆక్షేపణీయం. ఈ స్థాయికి దిగజారి మీరు మాట్లాడతారని నేను ఊహించలేదు. నా రాజకీయ ప్రస్థానం పట్ల అవగాహన రాహిత్యమో, సమాచార లోపమో తెలియదు కానీ మీ వ్యాఖ్యలు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు.1983 నుండి ఈ నాటి వరకు నా రాజకీయ జీవితం తెరచిన పుస్తకం. పదవుల కోసం, పార్టీ టికెట్ల కోసం ఏ నాడు, ఏ నాయకుడి వద్ద నేను మోకరిల్లింది లేదు... ఆత్మగౌరవాన్ని అమ్ముకున్నది లేదు. 40 ఏళ్ల నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రతిక్షణం ప్రజాహితమే తప్ప వ్యక్తిగత స్వార్థం లేదు... ఇకపై ఉండబోదు కూడా! ఆ నాడు శ్రీ నందమూరి తారక రామారావు లాంటి మహానుభావుడి నుండి నేడు



శ్రీ రేవంత్ రెడ్డి వరకు ఏ కేబినెట్ లో పని చేసినా, ఏ హోదాలో విధులు నిర్వర్తించినా రాష్ట్ర అభివృద్ధి, రైతులు సంక్షేమం, పేదల పక్షపాతం తప్ప నాకు మరో ఎజెండా లేదు. శ్రీ చంద్రబాబు నాయుడు కావచ్చు... శ్రీ చంద్రశేఖర్ రావు కావచ్చు...రాజకీయంగా, సిద్ధాంత పరంగా నాతో విభేదించవచ్చు కానీ... ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల నా కమిట్ మెంట్ ను ప్రశ్నించలేదు. నాయకుడు ఎవరైనా, పార్టీ ఏదైనా ప్రజాహితమే నా అభిమతంగా పని చేశాను. నన్ను పార్టీలో చేర్చుకోండి, నాకు టికెట్ ఇవ్వండి, నాకు పదవి ఇవ్వండి అని ఈ 40 ఏళ్ల ప్రయాణంలో ఏ నాడు, ఎవరిని అడిగింది లేదు. నా వల్ల సమాజానికి మంచి జరుగుతుంది, నా పని తీరుతో రాష్ట్రానికి మేలు జరుగుతుంది అని భావించి, విశ్వసించి ఆయా పార్టీలు, నాయకులు నన్ను కోరుకున్నారు, ప్రజలు ఆదరించారు తప్ప... నేను ఏ పార్టీ గుమ్మం ముందు, ఏ నాయకుడు వద్ద సాగిలపడింది లేదు.ఈ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఉమ్మడి రాష్ట్రంలోనైనా, తెలంగాణ రాష్ట్రంలోనైనా ఏ మూలకు వెళ్లినా అక్కడ అభివృద్ధి ఆనవాళ్లలో నా గుర్తులు కనిపిస్తాయి. సాగునీటి ప్రాజెక్టులైనా, జాతీయ రహదారులైనా వాటి నిర్మాణంలో నా పాత్ర, నా శ్రమ ఉంటుంది. శిలా ఫలకాలపై నా పేరు కనిపిస్తుంది. మీరు పుట్టి పెరిగిన నిజామాబాద్ జిల్లాలోనే కౌలాస్ నాలా, సింగీతం కల్యాణి, లక్ష్మీ కెనాల్, శారదా సాగర్, లక్ష్మీ సాగర్, ఇందల్వాయి, గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ రూపకల్పన నుండి పూర్తి చేయడం వరకు ఉమ్మడి రాష్ట్రంలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జరిగినవే. ఆ సమయంలో మీ నాన్నగారు ఉన్నారు, మీరు ఎక్కడ, ఏ పార్టీలో ఉన్నారో కూడా నాకు తెలియదు. స్వర్గీయ -పీవీ నర్సింహారావు హయాంలో వరద కాల్వ మంజూరు చేయించడంలో నా పాత్ర గురించి మీ జిల్లా ప్రజలను, నాయకులను అడిగి తెలుసుకుంటే మంచిది.ప్రస్తుతం రాష్ట్రంలో నిర్మాణమైన, నిర్మాణంలో ఉన్న ఏ జాతీయ రహదారి తీసుకున్నా వాటి మంజూరులో, నిర్మాణంలో నా ప్రయత్నం, ప్రమేయం ఉంది. మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ నుండి కేంద్ర మంత్రులుగా పని చేసిన, చేస్తున్న శ్రీ నితిన్ గడ్కరి గారిని, శ్రీ కిషన్ రెడ్డి గారిని అడిగితే నా పాత్ర, ప్రమేయం గురించి వారే చెబుతారు.

నా రాజకీయ జీవితం, నా వ్యక్తిత్వం గురించి మీ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ విద్యాసాగర్ రావు గారిని, శ్రీ లక్ష్మణ్ గారిని, శ్రీ బండారు దత్తాత్రేయ గారిని అడిగి తెలుసుకోండి. ముఖ్యమంత్రులు ఎవరైనా, వారి సహకారం తీసుకుని రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేశాను. జైకా నిధులతో ప్రారంభించడం వెనుక నా పాత్ర ఉంది. రాష్ట్రంలో నిర్మించిన అన్ని రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టులు (కాళేశ్వరం మినహా) నా ప్రమేయం లేకుండా జరిగింది లేదు.

మీరు మొదటి సారి ఎన్నికల్లో నిలబడినప్పుడు, ప్రజలకు రాసిచ్చిన బాండ్ పేపరు గురించి నేనెక్కడా ప్రస్తావించలేదు. ఎందుకంటే అప్పుడు నేను నిర్వహిస్తున్న మంత్రిత్వ శాఖకు సంబంధం లేదు. తాజాగా నేను వ్యవసాయ శాఖ మంత్రి హోదాలో జాతీయ పసుపు బోర్డు సాధించుకోవడం నా బాధ్యతగా భావించి కేంద్రంపై ఒత్తిడి తెస్తూ వచ్చాను. పసుపు బోర్డు ప్రకటించిన సందర్భంగా ప్రధాన మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపాను. దీంట్లో మీకున్న అభ్యంతరం ఏమిటి? మీ ఆవేదన, ఆక్రోశం దేని కోసం? బోర్డు ప్రకటన, ఏర్పాటు విషయంలో మీరు సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శించలేదు. ఐనా రైతుల ప్రయోజనాల దృష్ట్యా మేం సంయమనం పాటించాం. రాష్ట్ర ప్రభుత్వం తరపున బోర్డు ఏర్పాటు విషయంలో తగినంత సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఇదివరకే తెలియజేశాం. ఇక బోధన్ చక్కెర కర్మాగారం గురించి మీరు ప్రస్తావించారు. అది రాష్ట్ర పరిశ్రమల శాఖ పరిధిలోని అంశం. ఐనా మంత్రివర్గ సభ్యుడిగా నా వంతు ప్రయత్నం చేస్తాను. సంబంధిత మంత్రితో మాట్లాడి, ఏం చేయాలి, ఎలా చేయాలో అది చేస్తాం. ఈ నేపథ్యంలో... స్థాయి దిగజార్చుకుని మీరు మాట్లాడిన మాటలు సరైనవి కావుఅని నేను భావిస్తున్నాను. రెండు పర్యాయాలు లోక్ సభ సభ్యుడిగా ఎన్నికైన మీరు ఇంతటి అధమ భాషను వాడటం సభ్యత అనిపించుకోదు. పరిపక్వతలేని మాటలు మాట్లడకుండా, కొద్దిగా సహనంతో, రాజకీయ పరిజ్ఞానంతో మాట్లాడితే బాగుంటుందని హితవు పలుకుతున్నాను. మీ వ్యాఖ్యల పట్ల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ... వాటిని మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను.

**తుమ్మల నాగేశ్వరరావు**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు.**

# తెలంగాణ బస్సు దగ్ధం

- **ఒకరు సజీవ దహనం**

**టీ మీడియా ,జనవరి 15 ,మధుర:**

ఉత్తరప్రదేశ్‌కు విహారయాత్రలో విషాదం చోటుచేసుకుంది. నిర్మల్ జిల్లాకు చెందిన యాత్రికులు ఉత్తరప్రదేశ్‌కు విహారయాత్రకు వెళ్లారు. ప్రమాదావశాత్తు వారు ప్రయాణిస్తున్న బస్సు మంటల్లో చిక్కుకొని దగ్ధమైంది. అందులో ఒకరు సజీవదహనమయ్యారు. మిగతావారిని స్వస్థలాలకు చేర్చేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని మధుర-బృందావన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. మంగళవారం(జనవరి 14) బృందావన్‌లోని టూరిస్ట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఫైర్ సేఫ్టీ సిస్టమ్‌తో మంటలను అదుపు చేసినా, అప్పటికి బస్సు పూర్తిగా దగ్ధమైంది. నిర్మల్ జిల్లాకు చెందిన భక్తులతో మహాకుంభస్నానం చేసి బస్సు తిరిగి వస్తున్నట్లు సమాచారం.యాత్రికులను బైంసా రప్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ చొరవ చూపారు. అక్కడి కలెక్టర్, ఎస్పీతో మాట్లాడారు. యాత్రికులను క్షేమంగా తరలించే చర్యలు



చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఉత్తరప్రదేశ్‌కు చెందిన బృందావన్ అధికారులు. ప్రత్యేక వాహనాల ద్వారా యాత్రికులను స్వస్థలాలకు తరలించేందుకు చర్యలు చేపట్టారు.ఉత్తరప్రదేశ్ బృందావన్‌లో బస్సు దగ్ధమైంది. ప్రమాద సమయంలో బస్సులో 50 మంది యాత్రికులు ఉన్నారు.అయితే ఈ ఘటనలో నిజామాబాద్ జిల్లా కుబీర్ మండలం పల్సీకి చెందిన శీలం ద్రుపత్ ప్రమాదంలోసజీవదహనమయ్యారు. మిగిలిన యాత్రికులంతా సురక్షితంగా బయటపడ్డారు. కాగా, బస్సు, యాత్రికుల సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది. ప్రస్తుతం యాత్రికులు యూపీ పోలీసుశాఖ, ఆర్ఎస్ఎస్ సంరక్షణలో ఉన్నారు.ఇదిలావుండగా, బస్సులో బీడీలు కాల్చడమే అగ్నిప్రమాదానికి కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. వంట కోసం గ్యాస్ సిలిండర్లను బస్సులో ఉంచడంతో మంటలు భారీ రూపం దాల్చాయి. మంటలు చెలరేగడంతో ప్రయాణికులు అద్దాలు పగులగొట్టి ప్రాణాలు కాపాడుకున్నారు. తెలంగాణలోని నిర్మల్ జిల్లా నుంచి 50 మంది భక్తులతో బస్సు బృందావనం చేరుకుంది. ఈ బస్సు మధ్యాహ్నం 2:30 గంటలకు టూరిస్ట్ ఫెసిలిటేషన్ సెంటర్‌కు చేరుకుంది. భక్తులు ఆలయ దర్శనానికి వెళ్లారు. కాగా, సాయంత్రం 5:30 గంటలకు బస్సులో మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది బస్సులో మంటలను ఆర్పివేయడంతో ఈ ప్రయాణికుడి గురించిన సమాచారం వెలుగులోకి వచ్చింది.బస్సులోపల చూసేసరికి ఓ భక్తుడి అస్థిపంజరం కనిపించింది. అనారోగ్యం కారణంగా ద్రుపదుడు మరో 50 మంది యాత్రికులతో ఆలయానికి వెళ్లలేకపోయాడు.

వెనుక సీటులో కూర్చుని బీడీ తాగుతున్నాడు. ఇంతలో ఒక్కసారిగా బస్సులో మంటలు చెలరేగడంతో వారిని బయటకు తీసేందుకు కూడా అవకాశం లేకపోయింది. ఆ తర్వాత అతని అస్థిపంజరాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.సమాచారం అందుకున్న వెంటనే జిల్లా మేజిస్ట్రేట్ శైలేంద్ర కుమార్ సింగ్ ఇతర అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై పోలీసులు, అగ్నిమాపక శాఖలు సమగ్ర విచారణలో నిమగ్నమై ఉన్నాయి. బాధిత ప్రయాణికులకు అన్ని విధాలా సాయం చేస్తామని స్థానిక యంత్రాంగం హామీ ఇచ్చింది. ఈ ఘటనపై అధికారులు సంబంధిత వర్గాలకు సమాచారం అందించారు.

## ఏపీబీసీఎల్ అధిపతిగా వెబ్‌సైట్‌లో ఇంకా ఆయన పేరే

**టి మీడియా,జనవరి 15 ,అమరావతి :**

ఏపీ బెవరేజేస్ కార్పొరేషన్ ఎండీ ఎవరని అడిగితే అవినీతి కేసులో ఇరుకున్న వాసుదేవరెడ్డే అంటూ ఆ సంస్థ చెబుతోంది. ప్రభుత్వ రికార్డుల్లో ఏపీ బెవరేజేస్ కార్పొరేషన్ ఎండీగా నిషాంత్ కుమార్ వ్యవహరిస్తుంటే వెబ్ సైట్ మాత్రం ఇంకా వైఎస్సార్సీపీతో అంటకాగిన వాసుదేవరెడ్డినే తమకు అధిపతి అని అంటోంది. ఆ శాఖ వెబ్‌సైట్‌లో కాంటాక్ట్ వివరాల్లో వాసుదేవరెడ్డినే సంప్రదించాలని చూపిస్తోంది. ఏపీ బెవరెజెస్ కార్పొరేషన్ ఎండీ హోదాలో అవినీతి, అక్రమాలకు పాల్పడి సీఐడీ కేసులు ఎదుర్కొంటున్న వ్యక్తినే ఇంకా అధిపతిగా ఏపీబీసీఎల్? పేర్కొనటంపై విస్మయం వ్యక్తం అవుతోంది.వాస్తవానికి బెవరెజెస్ కార్పొరేషన్ ప్రధాన వెబ్‌సైట్‌లో సీఎం చంద్రబాబు, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఫోటోలు, మరికొన్ని వివరాలు మాత్రమే అప్‌డేట్ చేశారు. మిగతా వివరాలను మార్పు చేయలేదు. ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలని ప్రజలకు సేవలు అందించాలని ప్రత్యేకించి వైఎస్సార్సీపీ ప్రభుత్వ వాసనలు వదిలించుకోవాలని సీఎం చంద్రబాబు పదేపదే చెబుతున్నా కొందరు అధికారుల్లో మాత్రం మార్పు రావడం లేదు.






## లింగేశ్వర జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

**టీ మీడియా ,జనవరి 15 ,మక్తల్:**

కృష్ణ మండల కేంద్రంలో ఘనంగా క్షీరలింగేశ్వర జాతర రథోత్సవ వేడుకలు జరిగాయి. రథోత్సవంలో కృష్ణ మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటిశ్రీహరి, నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి లక్ష్మారెడ్డి,రవి పటేల్ ,మండల అధ్యక్షుడు రాజప్ప గౌడ్ ,బాలకృష్ణ రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శివంత్ రెడ్డి ,నారాయణపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధు, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ లక్ష్మీకాంత్ రెడ్డి,మక్తల్ నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేణు, కృష్ణా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సరఫరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పసుపు బోర్డు ఏర్పాటు వల్ల రైతులకు మేలు

- **ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**టీ మీడియా, జనవరి 15, వనపర్తి బ్యూరో :**



మంచి విత్తనాల సరఫరా, ధరలు స్థిరీకరణ, మార్కెటింగ్, కొత్త వంగడాల రూపకల్పన, రైతులకు బై ప్రొడక్ట్స్ అవకాశం ఇవ్వడం బాధ్యత పసుపు బోర్డు పసుపు బోర్డు ఏర్పాటు చేయడం హర్షణీయం, కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. పదకొండేళ్ల నిరీక్షణ తర్వాత నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పసుపు బోర్డును కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం హర్షణీయం అని, పసుపు బోర్డు వల్ల రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి అన్నారు.పసుపు పండించే రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు సరఫరా చేయాలని, కొత్త వంగడాలను రూపొందించాలని, పసుపు విక్రయానికి సరైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని, ధరల స్థిరీకరణకు చర్యలు తీసుకోవాలని, పసుపు బై ప్రొడక్ట్స్ అవకాశం రైతులకు ఇవ్వాలని, విదేశాల్లో పసుపు విక్రయానికి రైతులకే అవకాశం ఇవ్వాలని చిన్నారెడ్డి జాతీయ పసుపు బోర్డుకు సూచించారు.

కేవలం పార్లమెంటు ఎన్నికల హామీలా గా మిగల్చకుండా నిజాయాబాద్ లో పసుపు బోర్డును ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వా నికి, ముఖ్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రైతుల పక్షాన సంపూర్ణ అండగా నిలువాల్సిన బాధ్యత పసుపు బోర్డుకు ఉందని చిన్నారెడ్డి అన్నారు.

## గొప్ప ఆధ్యాత్మిక కేంద్రం కన్హా శాంతి వనం

**టీ మీడియా, జనవరి 15, వనపర్తి బ్యూరో :**



కన్హా శాంతి వనాన్ని సందర్శించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి .కన్హా శాంతి వనం గొప్ప ఆధ్యాత్మిక కేంద్రం అని, మానసిక ప్రశాంతతకు నిలయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ శివారులోని కన్హా శాంతి వనాన్ని చిన్నారెడ్డి సందర్శించారు. వేయి ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న కన్హా శాంతి వనాన్ని కలియ తిరిగి ప్రకృతి అందాలను ఆస్వాదించారు.ఈ శాంతి వనంలో ఏక కాలంలో ఒక లక్ష మంది ధ్యానం చేసుకునే మందిరాలు నిర్మించడం, విద్యా, వైద్యం వంటి సౌకర్యాలు ఉండటం చూసి చిన్నారెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు.దైనందిన జీవితంలో మనిషి వివిధ అంశాలపై ఒత్తిడికి గురవుతున్నారని, ఇలాంటి సమయంలో కన్హా శాంతి వనంలో సాంత్వన లభిస్తుంది అని చిన్నారెడ్డి పేర్కొన్నారు.ధ్యానం, యోగాలను భారత దేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరాలు అని చిన్నారెడ్డి తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు, దేశంలోని అనేక రాష్ట్రాలకు చెందిన ప్రజలు కన్హా శాంతి వనంలో సాంత్వన పొందుతున్నారని, వారికి వేదికను అందించిన రామచంద్ర మిషన్ సంస్థ చైర్మన్ కమలేష్ డీ పటేల్ కు చిన్నారెడ్డి అభినందనలు తెలిపారు. కన్హా శాంతి వనాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని అన్నారు.

## ఘనంగా ముగిసిన సంక్రాంతి క్రీడలు

**టీ మీడియా ,జనవరి 15 ,ఆత్మకూరు :**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం గుంటి పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ పెద్దల మరియు యువత ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ఘనంగా ముగిశాయి. గుంటి పల్లి గ్రామంలోని యువత నాలుగు టీములుగా విడిపోయి మూడు రోజులు ఆనంద ఉత్సవాల మధ్య స్నేహపూరిత వాతావరణంలో కొనసాగాయి. అనంతరం బుధవారం రోజు సాయంత్రం బహుమతులు కార్యక్రమం లో ప్రథమ బహుమతి దాత ఆత్మకూరు రుద్రాక్ష కురుమూర్తి సురేష్ టీం కు షీల్డ్ అందజేశారు. రెండవ బహుమతి దాత మాజీ ఎంపిటిసి ఆర్ పరమేష్ సింగల్ విండో అధ్యక్షులు రాములు రెండవ టీం మనోహర్ టీంకు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామం లో సంక్రాంతి పండుగ సందర్భంగా యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా క్రీడల పట్ల ఆసక్తిని పెంచాలనే ఉద్దేశంతో ఈ క్రీడలు నిర్వహించినట్లు పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుజాత ప్రకాష్ మరియు జూరాల గ్రామ పెద్దలు చిన్న నరసింహ మధు,పాషా, శ్రీనివాసులు గుంటీపల్లి గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ

**టీ మీడియా,జనవరి 15,చిన్నంబావి:**



చిన్నంబావి మండలం గడ్డ బస్వపురం గ్రామంలో టీ మీడియా 2025 నూతన క్యాలెండర్ ను గడ్డ బస్వపురం నివాసి సాఫ్ట్ వెర్ ఇంజనీర్ అయినట్టు వంటి చాపల శ్రీకాంత్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీ మిడియా రిపోర్టర్ రమేష్, తెలుగు వెంకటేష్, బాలు, కృష్ణ, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## కుంభమేళాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్

- **సాధ్వి హర్ష్ రిచారియా**

**టీ మీడియా ,జనవరి 15 , ప్రయాగ్‌రాజ్:**

కుంభమేళా జరుగుతున్న త్రివేణీ సంగమ తీరం భక్తకోటితో నిండిపోయింది. కనుచూపుమేర ఎటుచూసినా భక్తుల పుణ్యస్నానాలే. ప్రయాగ్‌రాజ్‌కు తొలిరోజు కోటి 75 లక్షల మంది వస్తే.. సంక్రాంతి రోజున రెండు కోట్ల మంది వచ్చారు. ఇదే రద్దీ మూడో రోజు బుధవారం కూడా కొనసాగుతోంది.. మరీ ముఖ్యంగా.. విదేశీయులు సైతం కాషాయ వస్త్రాలు, రుద్రాక్షలు ధరించి పుణ్యస్నానాలు చేస్తున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ఆధ్యాత్మిక సంగమం ఒక విశ్వ సంబరంగా మారింది. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా కావడంతో ఇప్పుడు మిస్ అయితే.. మళ్లీ ఇలాంటి మహా కుంభమేళాలో పాల్గొనడం దాదాపుగా అసాధ్యం. అందుకే.. పుణ్యస్నానాలు చేసేందుకు భక్తులు పోటెత్తుతున్నారు.అయితే.. ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో ఓ మహిళా సాధ్వి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. సాధ్వి దుస్తులతో కుంభమేళా వేదిక దగ్గర హల్‌చల్ చేస్తున్నారు హర్ష్ రిచారియా.. అంతేకాదు స్వామీజీలతో కలిసి రథంపై ఆమె ఊరేగారు.. అంతేకాకుండా కేవలం సాధువులకు మాత్రమే ప్రవేశం కల్పించే షాహీ స్నాన్‌లో హర్ష్ రిచారియాకు కూడా స్థానం కల్పించారు.. దీంతో కుంభమేళాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలుస్తున్న హర్ష రిచారియా గురించి గూగుల్ కూడా వెతుకుతున్నారు నెటిజన్లు.. కుంభమేళాలో ఆమెకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సైతం వైరల్ అవుతున్నాయి..అయితే సాధ్వి హర్ష్ రిచారియా తీరుపై భగ్గుమన్నారు జ్యోతిష్య పీఠం శంకారాచార్య అవిముక్తేశ్వరానంద్ సరస్వతి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. పవిత్ర కుంభమేళాలో అందానికి ప్రాధాన్యత లేదని , అధ్యాత్మికతకు మాత్రమే చోటు



ఉంటుందని స్పష్టం చేశారు. సాధువులతో కలిసి రథంపై ఊరేగడం.. షాహీస్నాన్‌లో పాల్గొనడం హిందూ ధర్మానికి విరుద్ధమన్నారు. కుంభమేళాలో ఇలాంటి విషయాలకు ప్రాధాన్యత ఇవ్వడం తగదన్నారు శంకరాచార్యకొన్ని సార్లు తాను రెండేళ్ల క్రితం సన్యాసం స్వీకరించినట్టు చెప్పారు హర్ష్ రిచారియా.. అయితే కుంభమేళాలో ఆమెపై వివాదం చెలరేగడంతో టీవీ9తో ప్రత్యేకంగా మాట్లాడారు.. కాషాయం దుస్తులు వేసుకున్నంత మాత్రాన సన్యాసిని కావాల్సిన అవసరం లేదన్నారు. తాను శాంతిని ఇష్టపడతానని, మంత్రాలు పఠించడం ద్వారా తనకు సాంత్వన లభిస్తుందని అన్నారు. ఆమె బ్యాక్ గ్రౌండ్‌కు వెళ్తే హర్ష్ రిచారియా స్వస్థలం ఉత్తరాఖండ్ యాంకర్‌గా, మోడల్‌గా పనిచేశారు.. భోపాల్‌కు చెందిన నిరంజని అఖాడాకు చెందిన మహా మండలేశ్వర్ కైలాసానంద్ మహారాజ్‌కు శిష్యురాలిగా ఉన్నారు. దీంతో పాటు రిచారియా సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ మాత్రమే కాదు..ప్రొఫెషనల్ హోస్ట్ కూడా కావడంతో ఆమెకు ఇన్‌స్టాగ్రామ్ లో లక్షలాది మంది ఫ్యాన్స్ ఉన్నారు.ఆమె ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు రావడంతో ఆమె వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి.. 'అందమైన సాధ్వి'గా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న హర్ష రిచార్య ఫొటోలను నెటిజన్లు షేర్ చేస్తూ.. కామెంట్స్ చేస్తున్నారు.

## నకిలీ టికెట్లతో శ్రీవారి దర్శనం

- **పోలీసుల అదుపులో ఐదుగురు**

**టి మీడియా,జనవరి 15 , తిరుమల:**



నకిలీ ప్రత్యేక ప్రవేశ దర్శనం (రూ.300 టికెట్లు) టికెట్లతో భక్తులకు తిరుమల శ్రీవారి దర్శనం కల్పిస్తున్న వ్యవహారం బయటకు వచ్చింది. కొందరు దళారులు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం నకిలీ టికెట్లతో భక్తులకు శ్రీవారి దర్శనం కల్పిస్తున్నారు. దీంతో అనుమానం వచ్చిన తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) విజిలెన్స్ అధికారులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద కొందరు భక్తులను నిలిపివేశారు. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికారులు ట్యాక్సీ డ్రైవర్ల ద్వారా నకిలీ టికెట్లు విక్రయిస్తున్నట్లు నిర్ధారించారు.విచారణలో ఐదుగురు నిందితులను అధికారులు గుర్తించారు. వారిలో రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం కౌంటర్ ఉద్యోగి లక్ష్మీపతి, అగ్నిమాపక శాఖ సిబ్బంది మణికంఠ, భానుప్రకాశ్, ట్యాక్సీ డ్రైవర్లు జగదీశ్?, శశి ఉన్నారు. లక్ష్మీపతి విధుల్లో ఉన్నప్పుడు నకిలీ టికెట్లతో దర్శనానికి పంపుతున్నట్లు నిర్ధారించారు. మణికంఠ సాయంతో నకిలీ టికెట్లు తయారు చేస్తున్నారని ట్యాక్సీడ్రైవర్లు శశి (తిరుపతి), జగదీశ్ (చెన్నై) ద్వారా భక్తులకు టికెట్లు విక్రయిస్తున్నట్లు తేల్చారు.హైదరాబాద్, ప్రొద్దుటూరు, బెంగళూరుకు చెందిన 11 మంది భక్తుల నుంచి రూ.19 వేలు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ప్రస్తుతం ఈ ఐదుగురు నిందితులను టీటీడీ విజిలెన్స్ అధికారులు, వన్ టౌన్ పోలీసులు విచారిస్తున్నారు.

## మోటారు సైకిళ్లకు ముందు ఇనుప తీగలను బిగించుకోండి..

- **పట్టణ పోలీసులు**

**టి మీడియా,జనవరి 15,కామారెడ్డి :**



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో తిరుగుతున్న మోటారు సైకిళ్లకు పతంగులు గాలిపటం ఎగరవేయడానికి వాడుతున్న దారం తగలకుండా ఉండేందుకు వీలుగా, మోటారు సైకిళ్లకు ముందు ఇనుప తీగలను ముందట బిగించుకోవాలని పట్టణ పోలీసులు తెలుపుతున్నారు. అందులో భాగంగా బుధవారం నిజం సాగర్ చౌరస్తాలో కొన్ని వాహనాలకు పోలీసులు స్వయంగా మోటార్ సైకిల్ హ్యాండిల్ లకు బిగించి వాటి అవసరం పై అవగాహన కలిగించారు. తీగలను ముందు బాగానే బిగించుకోవడం వలన గాలిపటం ఎగరవేయడానికి ఉపయోగించే మాంజా గాని, మరేదైన దారము గాని నడిపే వ్యక్తులకు తగలకుండా ఉంటుంది. మోటార్ సైకిల్ నడిపే వ్యక్తులు మీ మీ మోటార్ సైకిల్ లను నడుపునప్పుడు హెల్మెట్ పెట్టుకొని జాగ్రత్తగా నడపాలని వీలైతే దారం లాంటివి తగలకుండా ఉండేందుకు ఈ విధంగా ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా వాహనదారులకు సూచిస్తున్నామన్నారు. అంతేగాక పతంగులు ఎగరవేసేవారు ఎట్టి పరిస్థితుల్లో కూడా దారాలను వదిలేయకూడదని, అంతేగాక చైనా మాంజా లాంటి వాటిని వాడకుండా ఉండాలని, ఒకవేళ చైనా మంజా వాడినచో చట్టరీత్యా తగు చర్యలు తీసుకోబడతాయని పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి

**టీ మీడియా, జనవరి 15, వనపర్తి బ్యూరో :**



జనవరి 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను జనవరి 20 లోపు క్షేత్రస్థాయి సర్వే పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, వ్యవసాయ విస్తీర్ణాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సర్వే పై దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేయనున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి అర్హత లేని వాటిని తొలగించే విధంగా పకడ్బందీగా సర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలక్టర్ ఆదేశించారు.

రైతు భరోసా పై సర్వే చేసేందుకు మండలంలోని తహసిల్దార్, మండల వ్యవసాయాధికారి ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారన్నారు. ప్రతి గ్రామానికి రెవిన్యూ ఇన్స్పెక్టర్, వ్యవసాయ విస్తీర్ణాధికారి ఒక జట్టుగా వ్యవహరించి రెవెన్యూ గ్రామం ఆధారంగా జట్టు సభ్యులు అన్ని సర్వే నెంబర్లను సందర్శించి, వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలని సూచించారు. ఇళ్ళు, రోడ్లు, పరిశ్రమలు నిర్మించుకున్న స్థలాలను వ్యవసాయ యోగ్యం లేని స్థలాలుగా గుర్తించాలని సూచించారు . లే అవుట్లు, భూసేకరణ చేసిన భూములను గుర్తించి వ్యవసాయ యోగ్యత లేని భూమిగ గుర్తించాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే సందర్భంగా పంచాయతీ సెక్రటరీ, రెవెన్యూ సిబ్బంది భూమి లేని కూలీలు ఎవరైతే 2023-24 సంవత్సరంలో కనీసం 25 రోజులు పనిచేసి ఉన్నారో అలాంటి వారిని గుర్తించి వారి ఆర్థిక స్థితిగతులు పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలన్నారు. రూపొందించిన జాబితాను జనవరి 21 నుండి 24 వరకు జరిగే గ్రామ సభలో పెట్టి తీర్మానం చేయాల్సి ఉంటుంది.ఇందిరమ్మ ఇళ్ళ విషయంలో గుర్తించిన 36206 కుటుంబాలను సందర్శించి నిబంధనలకు అనుగుణంగా, వాస్తవంగా అర్హత కలిగిన పేద కుటుంబాలను మాత్రమే గుర్తించి జాబితా రూపొందించాలని సూచించారు. కొత్త రేషన్ కార్డుల విషయంలో తుది జాబితాలో చోటు లభించిన 6647 కుటుంబాలను సందర్శించి వాస్తవికంగా అర్హత ఉన్నదా లేదా అనేది గుర్తించి అర్హత కలిగిన వారి జాబితా రూపొందించాల్సి ఉంటుందని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలన అనేది నిబంధనలకు అనుగుణంగా చాలా పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని ఆదేశించారు.సర్వే పూర్తి అయిన అనంతరం జనవరి 21 నుండి 24 వరకు సర్వేలో రూపొందించిన జాబితాను గ్రామ సభలో పెట్టీ ఆమోద తీర్మానం అందంతరం ఆన్లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ఆర్డీఓ సుబ్రమణ్యం, జడ్పి సీఈఓ యాదయ్య, పి.డి గ్రామీణాభివృద్ధి శాఖ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.పి.ఓ సురేష్, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, ఏ. ఈ. ఒ లు, మున్సిపల్ కమిషనర్ లు, పంచాయతీ సెక్రటరీలు, సర్వే జట్టు సభ్యులు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# సీగ్రాస్‌పై విశాఖ విద్యార్థుల పరిశోధనలు

- అమెరికా ఎన్జీవో చేయూత
- పరిశోధనకు 200 అమెరికా డాలర్లు అందజేత

**టి మీడియా,జనవరి 15 ,విశాఖ :**
ప్రస్తుత పోటీ ప్రపంచంలో కృషి, పట్టుదల ఉంటే ఎంతటి విజయాలైనా సాధిస్తామంటున్నారు ఈతరం యువత. అలా సముద్రంలో అంతరించిపోతున్న సీగ్రాస్ తిరిగి పెంచితే ప్రయోజనం చేకూరుతుందని భావించారు విశాఖలోని లంకపల్లి బుల్లయ్య కళాశాల చెందిన విద్యార్థులు. మునపటి పరిస్థితులు నెలకొల్పేలా ఏదైనా పరిష్కారం చూపాలనే వారి ఆలోచనే అమెరికా అవకాశం అందించింది. ఆ విద్యార్థులు చేసిన పరిశోధనలేంటి? కాలుష్యాన్ని నియంత్రించేందుకు అవి ఎలా ఉపయోగపడతాయి ..? అమెరికాకు చెందిన ఎన్జీవో ' షేడ్స్ ఆఫ్ పీస్ ', మన దేశంలోని స్టూడెంట్ సొసైటీ ఫర్ క్లైమేట్ చేంజ్ అవేర్నెస్ సంస్థ సంయుక్తంగా వాతావరణ మార్పులపై యువత, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాయి. అందులో భాగంగా గతేడాది క్లైమేట్ ట్యాంక్ ఎక్సలరేటర్ పోటీ పేరిట యువత నుంచి వినూత్న ఆలోచనలు ఆహ్వానించాయి. 3 నెలలు సమయం ఇచ్చి ఆలోచనలు వర్కింగ్ మోడల్ కింద తీర్చిదిద్దేందుకు ప్రోత్సహించాయి.



**అమెరికా పర్యటన**
మూడు దశల వడపోత తర్వాత విశాఖలోని బుల్లయ్య కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఈ పోటీల తుదిరేసులో నిలిచారు. బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతున్న హర్షిత, అశ్విని, తేజాంబిక్, కార్తికేయ నారాయణ చేసిన పరిశోధనలకు 10 రోజుల అమెరికా పర్యటనకు అవకాశం వరించింది. అక్కడ విశ్వవిద్యాలయాల్లో జరిగే పరిశోధనల్లో విద్యార్థులు పాల్గొననున్నారు.

**పరిశోధన దానికే**
పర్యావరణంలోకి పెద్దఎత్తున విడులవుతున్న కార్బన్ డై ఆక్సైడ్ సంగ్రహించడంలో 'బ్లూ కార్బన్ ఎకోసిస్టమ్' కీలకం. అడవులు, సీ గ్రాస్ మెడోస్, సాల్ట్ మార్సెస్ ఇందులో భాగం. భూమిపై చెట్లతో పోలిస్తే ఇవి 33% అధికంగా సీవో2ను గ్రహిస్తాయి. కానీ ప్రస్తుతం అంతరించిపోతున్నాయి. విశాఖ తీరం వెంబడి' సీగ్రాస్‌మెడోస్' నుతిరిగిపున రుద్ధరించాలన్నదే ఈ పరిశోధనల ఉద్దేశం.ఒడిశా బిలికా సరస్సు నుంచి పరిశోధనకు సంబంధించిన నమూనాలు సేకరించామని చెబుతోంది విద్యార్థిని హర్షిత. వాటి శాస్త్రీయ నామాలే 'హలోఫిలా ఓవాలిస్', 'హలోడ్యూల్ పినిఫోలియా'. వాటిని స్థానిక వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా ప్రయోగశాలలో అభివృద్ధి చేశారు. నిర్వాహక ప్రతినిధులు అందించిన 200 అమెరికన్ డాలర్లతో 2 లైవ్ మోడల్స్‌ను ఏర్పాటు చేసి పరిశోధనలు చేశామని చెబుతోంది హర్షిత.బ్లూ కార్బన్ ఎకోసిస్టమ్ అనే దానిపై మేము పరిశోధన చేస్తున్నాం. ఇది కాలుష్యాన్ని తగ్గించడానికి ఉపయోగపడుతుంది. ఈ పరిశోధన చేసేందుకు అమెరికా నుంచి మాకు 200 డాలర్ల సహాయం అందింది. దీనికోసం అమెరికాతో కలిసి పని చేయబోతున్నాం. పది రోజులు ఈ పరిశోధనపై వారు మాకు అవగాహన కల్పిస్తారు. అందుకు మేము వచ్చే నెలలో అమెరికా వెళ్లబోతున్నాం." హర్షిత, విద్యార్థిని వాతావరణ సహకరించకపోయినా పరిశోధనల్లో 3 సార్లు విఫలం కావడంతో మొదట తీవ్ర నిరాశకు గురయ్యారు. అయినా తరగతులు, పరీక్షలకు హాజరవుతూనే ప్రాజెక్ట్ చేశారు. తర్వాత వరుస అల్పపీడనాలు రావడంతో సముద్రంలో ఆ గడ్డి నాటడానికి వాతావరణం సహకరించలేదు. ఎలాగైనా ప్రాజెక్టును పూర్తి చేయాలని భావించి నాలుగోసారి విజయం సాధించామంటోంది ఈ బృంద సభ్యురాలు అశ్విని.బిలికా సరస్సు, బంగాళాఖాతంలో పరిస్థితులు వేర్వేరుగా ఉంటాయంటున్నారు విద్యార్థులు తేజాంబిక్, కార్తికేయ నారాయణ. అందుకే సరస్సు నుంచి తీసుకొచ్చిన నమూనాల్ని మొదట ట్యాంకర్లలో కృత్రిమ పద్ధతిలో పెంచడానికి ప్రయత్నించారు. దీనికి ఫోటో సింథటిక్ లైట్, సీఓ2 జనరేటర్‌ను వినియోగించారు. ప్రయోగశాల వాతావరణంలోనే ఈ మొక్కలు పెంచి చూశాం. దీనిని పరిశీలించేందుకు 2 నెలలు సమయం పట్టిందన్నారు ఆ విద్యార్థులు.స్వచ్ఛమైన సముద్ర తీరం కోసం : సముద్రాల్లో అక్కడి పరిస్థితులను అంచనా వేసి వాటికి అనుగుణంగా కాలుష్యాన్ని నియంత్రించేందుకు సమూల మార్పులు చేయవచ్చని చెబుతున్నారు ఈ విద్యార్థి పరిశోధకులు. తూర్పు, పశ్చిమ తీరాల్లో వీటిని పెంచేలా మరింత కృషి చేసి భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన సముద్ర తీరాన్ని ఆస్వాదించగలిగే వెసులుబాటును తీసుకొస్తామంటున్నారు.

# అసలు నిజం బయటపడింది

- బీజేపీ చీఫ్ జేపీ నడ్డా ఫైర్



**టీ మీడియా ,జనవరి 15 ,ఢిల్లీ:**
కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో ఆ పార్టీ ఎంపీ, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆర్‌ఎస్‌ఎస్‌ను టార్గెట్ చేస్తూ సంచలన వ్యాఖ్యలు.. ఇటీవల మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై రాహుల్ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్, బీజేపీపై విమర్శలు గుప్పించారు.. రాజ్యాంగాన్ని కించపరిచేలా.. దేశ స్వాతంత్రపోరాటాన్ని అవమానపరిచేలా భగవత్ మాట్లాదారనీ మండిపడ్డారు. రాజ్యాంగం పునాదుల మీద%ా% దేశప్రజలతో కాంగ్రెస్ పనిచేస్తుందని స్పష్టం చేశారు.. ఈ క్రమంలోనే.. ప్రతిపక్షం బీజేపీతో మాత్రమే కాదు.. దేశంతోనూ పోరాడుతోందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు జాతీయ రాజకీయాల్లో దుమారం రేపాయి.. రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, పలువురు కేంద్రమంత్రులు తప్పుబట్టారు. కాంగ్రెస్ అసలురూపం ఈ వ్యాఖ్యలతో బహిర్గతమైందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ కొత్త కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. " మన భావజాలం ఆర్ఎస్ఎస్ భావజాలం వలె వేల సంవత్సరాల నాటిది.. అది వేల సంవత్సరాలుగా ఆర్ఎస్ఎస్ భావజాలంతో పోరాడుతూనే ఉంది. మనం.. న్యాయమైన పోరాటం చేస్తున్నామని అనుకోవద్దు. ఇందులో ఎలాంటి న్యాయమూ లేదు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు మన దేశంలోని ప్రతి సంస్థను స్వాధీనం చేసుకున్నాయి. ఇప్పుడు మనం బీజేపీ, ఆర్ఎస్ఎస్ తోపాటు.. భారత రాష్ట్రంతో పోరాడుతున్నాం." అంటూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు.ప్రతిపక్ష కాంగ్రెస్ ఇప్పుడు బీజేపీపైనే కాకుండా భారత రాష్ట్రంపై కూడా పోరాడుతోందన్న రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం వ్యక్తంచేసింది..ఆ పార్టీ నేత అమిత్ మాల్వియా రాహుల్ వీడియోని %ు%లో షేర్ చేశారు. రాహుల్ ఇప్పుడు భారత రాజ్యానికి వ్యతిరేకంగా బహిరంగంగా యుద్ధం ప్రకటిస్తున్నారని ఆయన రాశారు. అదే సమయంలో, కాంగ్రెస్ అసలు నిజాన్ని ఇప్పుడు సొంత నాయకుడే బట్టబయలు చేశారని బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు.
**జేపీ నడ్డా ఫైర్..** రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పందిస్తూ.. 'ఇకపై దాచాల్సిన అవసరం లేదు, కాంగ్రెస్‌లోని అసహ్యకరమైన నిజాన్ని ఇప్పుడు సొంత నాయకుడే బట్టబయలు చేశాడు. తాను భారత రాష్ట్రంపై పోరాడుతున్నానని.. దేశానికి తెలిసిన విషయాన్ని స్పష్టంగా చెప్పినందుకు రాహుల్ గాంధీని నేను అభినందిస్తున్నాను.. రాహుల్ గాంధీ, ఆయన చుట్టూ ఉన్నవారికి అర్బన్ నక్సల్స్‌తో సంబంధం ఉందనే విషయం అందరికీ తెలిసిందే. దేశం పరువు తీయాలని, కించపరచాలని, అప్రతిష్టపాలు చేయాలని వారు కోరుకుంటున్నారు. పదే పదే ఆయన చేస్తున్న పనులు ఈ నమ్మకానికి బలం చేకూర్చాయి. భారత్‌ను ముక్కలు చేసి, విభజించాలనే ఉద్దేశంతోనే ప్రతి ఒక్కటీ చేశారు. చెప్పారు' అని ఎక్స్ వేదికగా నడ్డా రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై మండి పడ్డారు.

## పండగ పూట అంతులేని విషాదం

- ఒకేసారి అన్నదమ్ములిద్దరికీ గుండెపోటు

**టి మీడియా,జనవరి 15,చీరాల:**




సంక్రాంతి పండుగరోజు ఆ కుటుంబంలో అంతులేని విషాదం చోటు చేసుకుంది. గంటల వ్యవధిలో గుండెపోటుతో ఇద్దరు అన్నదమ్ములు మృతిచెందారు. తొలుత గుండెపోటుకు గురైన అన్నను ఆసుపత్రికి తరలిస్తుండగామార్గమధ్యంలో అతను మృతి చెందాడు. ఆసుపత్రిలో మృతి చెందిన అన్న వివరాలు అందిస్తూ తమ్ముడు కూడా గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. గంట వ్యవధిలో అన్నదమ్ములిద్దరూ గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఆ విషాద ఘటన బాపట్ల జిల్లా చీరాల గొల్లపాలెంలో తీవ్ర విషాదం నెలకొంది.చీరాల మున్సిపల్ పరిలోని గొల్లపాలెం చెందిన 40 ఏళ్ళ గొల్లప్రోలు గంగాధర్‌కు గుండెపోటు రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే గమనించిన కుటుంబసభ్యులు,స్నేహితులు చికిత్స నిమిత్తం చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే అప్పటికే గంగాదర్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆసుపత్రిలో విగతజీవిగా పడిఉన్న అన్న గంగాధర్‌ను సూచి గొల్లప్రోలు గోపి (33) కన్నీరుమున్నీరయ్యాడు. అన్న గంగాధర్ వివరాలను ఆసుపత్రిలో సిబ్బందికి వివరిస్తున్న క్రమంలో తమ్ముడు గోపి కూడా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. అన్న మృతిని తట్టుకోలేని తమ్ముడు గోపి ఆసుపత్రిలోనే గుండెపోటుతో కుప్పకూలిపోయాడు.వైద్యులు వెంటనే వైద్య చికిత్స అందించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. కేవలం గంట వ్యవధిలో అన్నదమ్ములు ఇద్దరూ మృతి చెందడంతో గొల్లపాలెంలో విషాధచాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అన్నదమ్ములు ఒకేసారి కేవలం గంట వ్యవధిలో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కాలనీవాసులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రి వద్దకు తరలివస్తున్నారు.

# కనులపండువగా కనుమ సంబరాలు

- గోవులకు ప్రత్యేక పూజలు
- శ్రీశైలంలో పెరిగిన రద్దీ

**టి మీడియా,జనవరి 15 ,అమరావతి :**
రైతు కుటుంబాల్లో పశుసంపద ఎంతో అనుబంధంతో కూడుకున్నది. కనుమ పండుగ రోజున పశువులకు పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. పశువులను శుభ్రంగా కడిగి, వాటి నుదుటన బొట్టుపెట్టి, కాళ్లకి, వీపుపై భాగంలో పసుపు కుంకుమతో అలంకరించి పూజలు చేస్తారు. గోమాతను పూజిస్తే సకల దేవతలను ఆరాధించినట్లేనని పండితులు చెబుతారు.కనుమ సందర్భంగా గుంటూరు జిల్లా పెదవడ్లపూడిలోని గోశాలలో జడ్పీ మాజీ ఛైర్మన్ పాతూరి నాగభూషణం ఆధ్వర్యంలో గోపూజ అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించారు. హిందూ ధర్మ ప్రతీక ఆరాధించే గోమాత విశిష్టతను వివరించేలా ఈ కార్యక్రమం జరిపారు. పాడిపంటలతో రైతుల జీవితాలు కళకళలాడాలని పాలిచ్చే గోవులకు, పనిచేసే బసవన్నలకు, పండించే రైతులకు, ఫలమిచ్చే పొలాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



**దేవుళ్ల ఊరేగింపు :**
కనుమ పండుగను పురస్కరించుకొని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో గోపూజ నిర్వహించారు. అనంతరం ఆలయంలోని అలంకార మండపం నుంచి శ్రీ సోమస్కంద మూర్తి సమేత జ్ఞాన ప్రసూనాంబికా దేవి అమ్మవారికి కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించారు. ఆలయానికి సమీపంలోని 23 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న కైలాసగిరి చుట్టూ దేవతామూర్తుల విగ్రహాల ఊరేగింపు జరిగింది.

**కిక్కిరిసిన దేవాలయాలు**
రానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు, ముక్కోటి దేవతలకు ఆహ్వానం పలుకుతూ ఆదిదంపతులు కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహిస్తారని అర్చకులు తెలిపారు. గిరి ప్రదక్షిణలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని దేవతామూర్తులకు అడుగడుగునా హారతులు సమర్పించారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో గోవుల పండుగ ఘనంగా జరిగింది. పట్టణంలోని దేశవానిపేట వీధిలో ఆర్?ఎస్?ఎస్? ఆధ్వర్యంలో గోపూజ నిర్వహించారు. జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు రైతులతో కలిసి గోవుకు పూజలు చేశారు.కనుమ పండుగ సందర్భంగా కడప మరియాపురం చర్చి ఆవరణలో టీడీపీ ఆధ్వర్యంలో బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవీరెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి పోటీలను ప్రారంభించారు. బండలాగుడు పోటీలు చూసేందుకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తరలివచ్చారు. పోటీల్లో పలు ప్రాంతాలకు చెందిన ఎద్దులు పాల్గొన్నాయి.గోవులకు ప్రత్యేక పూజలు : విశాఖ సింహాచలం వరాహలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలోని గోశాలలో గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోశాలను పరిశుభ్రం చేసి గోవులకు ప్రత్యేక పూజలు చేశారు. పిండి వంటలు వండి పశువులకు తినిపించారు. భక్తులు గోశాలకు చేరుకొని ఆవులను పసుపు-కుంకుమలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలలో దేశీయ జాతి ఆవులను సంరక్షిస్తున్నారు. ఏటా కనుమ రోజున గోవులకు విశిష్ఠ పూజలు నిర్వహిస్తూ వస్తున్నారు.

**అలరించిన గుండురాయి పోటీలు**
ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. జగ్గయ్యపేట పట్టణంలో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలలో ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావు, షరాబు వర్తక సంఘం అధ్యక్షులు శ్రీరాం రామకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ నూకల కుమార్ రాజా, తుమ్మెపల్లి నరేంద్ర, పాల్గొన్నారు.ఈ సందర్భంగా భోగి మంటలు, హరిదాసు కీర్తనలు, భరతనాట్యం, గంగిరెద్దుల నృత్యాలతో ఆనందంగా జరిపారు. అనంతరం స్టేజ్?పై ప్రదర్శించిన వారికి పెద్దలు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరామ తాతయ్య కర్ర సాము చేసి అందరిని అలరించారు.

## ముగ్గులతో కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి నిరసన

- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్



**టీ మీడియా, జనవరి 15, వనపర్తి బ్యూరో :**
సంక్రాంతి పండగ సందర్భంగా కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ లు అమలు కావడం లేదని పండగ రోజైన మంగళ బుధ వారాలలో వనపర్తి జిల్లా మాజీ మున్సిపాలిటీ వై చైర్మన్ వాకిటి శ్రీధర్ ఇంటి ముందు ముగ్గులు వేసి ముగ్గుల ద్వారా కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత చూపించారు. మండల బీఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధుల ఇంటి ముందు వాకిళ్లలో ముగ్గుల రూపంలో కాంగ్రెస్ పార్టీకి ప్రశ్నల వర్షం కురిపించారు. వారు వేసిన ముగ్గులు ఈ విధంగా ప్రజలకు వింతగా దర్శన మిచ్చాయి. ఏది ఏమైనా ఎలాగైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు వదలమని మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ వైస్ మున్సిపల్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ తెలిపారు. హామీలన్నీ అమలు అయ్యే వరకు ఇలాగే ప్రశ్నిస్తామని అన్నారు. ప్రతి ముగ్గులో రైతు భరోసా, రుణమాఫీ, తులం బంగారం ,మహిళలకు 2500, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నిరుద్యోగ భృతి, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, అంబేద్కర్ అభయ హస్తం, వంటి అమలుకానీ హామీలపై మండల ప్రజలు ముగ్గుల రూపంలో వారి ఆవేదన వ్యక్తం చేస్తూ పథకాలన్నీ భోగి మంటల్లో కలిపేసిన రేవంత్ అంటూ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ విధంగా పండగ సందర్భంగా ప్రభుత్వం పై వ్యతిరేక ముగ్గులు దర్శనమిచ్చాయి.

## కొత్తపేటలో వైభవంగా ప్రభల తీర్థం

- ఆకట్టుకున్న బాణాసంచా కాల్పులు

**టి మీడియా,జనవరి 15,కొత్తపేట:**



ప్రభలను తీసుకువచ్చేవారంతా ఎవరికివారు కమిటీలు గా ఏర్పడి పోటాపోటీగా ప్రభలను అలంకరించి మేళ తాళాలు, డిజె డాన్సులు, డప్పు వాయిద్యాలు, బాణసంచా కాల్పులతో భారీ ఊరేగింపుగా కొత్తపేట హైస్కూల్ గ్రౌండ్ కు తీసుకువచ్చారు. ప్రతిచోట కనుమ రోజు మాత్రమే ప్రభల ఉత్సవాలు జరుగుతుండగా కోనసీమలోని కొత్తపేటలో మాత్రం మకర సంక్రాంతి రోజున మాత్రమే ఏకైక ప్రభల ఉత్సవాలు జరగడం విశేషంగా చెప్పవచ్చు. పోటాపోటీగా ప్రభలను అలంకరణలు చేసి ఊరేగింపుగా తీసుకువచ్చిన తీరు ప్రజలను భక్తి పారవశ్యంలో ముంచెత్తింది. అచ్చరభ శరభ అనుకుంటూ ప్రభలను తమ తమ ఏరియాల నుంచి ఊరేగింపుగా తీసుకురావడంలో ఎంతో ప్రత్యేకత నెలకొంది. కొత్తపేటలో ప్రతి ఏట సంక్రాంతి పండుగ రోజున జరగతున్న ఈ ప్రభల ఉత్సవాలను జిల్లా అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులు స్వయంగా దగ్గరే ఉండి పర్యవేక్షిస్తున్నారంటే ఈ ఉత్సవాలు ఎంత పెద్ద స్థాయిలో ఉంటాయో ప్రతి ఒక్కరికి అర్థం అవుతుంది. ఉత్సవాల్లో భాగంగా తీర్థం సందర్భంగా రాత్రికి జరిగిన భారీ ఎత్తున బాణసంచా కాల్పులు ఇక్కడ ప్రత్యేకతగా నిలిచాయి. మొదటగా బోడిపాలెం వంతెనవద్దనుండి పాతరామాలయం వీరభద్రుని (తల్లి ప్రభ ) బయలుదేరగా దాని వెనుక బోడిపాలెం వంతెన భక్తఆంజనేయస్వామి ప్రభ, కొత్త రామాలయం, బంగారమ్మతల్లి, ముద్రగడవీది, సంతోష్ నగర్, రామయ్యవీది, రాజరాజేశ్వరి ఇంకా పలువీధులనుండి ఊరేగింపుగా బయలుదేరి కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీగ్రౌండ్ వద్దకు చేరుకున్నాయి.

**కేటీఆర్‌కు బిగ్ షాక్** చేయాలని తెలంగాణ హైకోర్టులో కేటీఆర్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఇందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీంతో ఈ నెల 8న ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ పిటిషన్ వేశారు. కేటీఆర్ పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న వర్లె ధర్మాసనం విచారణ చేసింది. మరోవైపు ఇప్పటికే సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఏసీబీ కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది.

**రాజకీయ కారణాలతోనే కేసు నమోదు** రాజకీయ కారణాలతోనే కేసు నమోదు చేశారని ప్రస్తుతం కేటీఆర్ విపక్షంలో ఉన్నారని ఆయన తరపు న్యాయవాది సుందరం సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నేతగా ఉండటంతోనే కేసులు పెడుతున్నారని వాదించారు. అయితే ప్రతిపక్ష నేతగా ఉంటే కేసులు ఎదుర్కోవాలి కదా..? అని జస్టిస్ బేలా ఎం త్రివేది ప్రశ్నించారు. హైకోర్టు తీర్పులో తాము జోక్యం చేసుకోలేమంటూ పిటిషన్‌ను డిస్మిస్ చేశారు.పిటిషన్ విత్ డ్రా చేసుకునే అవకాశం : పిటిషన్ వెనక్కి తీసుకుని మళ్ళీ హైకోర్టును ఆశ్రయించేందుకు అవకాశం ఇవ్వాలని కేటీఆర్ తరపు న్యాయవాది కోరారు. పిటిషన్ విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పించిన ధర్మాసనం.. మళ్లీ హైకోర్టుకు వెళ్లే స్వేచ్ఛ ఇవ్వలేమని స్పష్టం చేసింది. దీంతో పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని కేటీఆర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

## ఆర్ఎస్ ఎస్ బాటలో బిఆర్ఎస్

(మొదటిపేజీ తరువాయి..)
తెలంగాణలో కాంగ్రెస్ పై బీఆర్ఎస్ అవే ఆరోపణలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ నేర్చుకోవాల్సిన అవసరం లేదన్నారు.140 ఏళ్ల చరిత్ర కలిగి కాంగ్రెస్ పార్టీ సొంత కార్యాలయం నిర్మించుకునేందుకు ఇన్నేళ్లు పట్టిందని అంటూ అదే నిన్నగాక మొన్న వచ్చిన ప్రాంతీయ పార్టీలు 40 ఏళ్ల సీనియార్టీ మాత్రమే ఉన్న బీజేపీ స్వల్పకాలంలోనే కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నాయన్నారు రేవంత్. తమ పార్టీ ప్రజల కోసం ఎంత నిస్వార్థంగా పని చేస్తుందో దీన్ని బట్టే అర్థం చేసుకోవాలన్నారు. బీజేపీ, ఇతర ప్రాంతీయ పార్టీల ఆర్థిక స్థితిగతులు, కాంగ్రెస్ పార్టీ ఆర్థిక స్థితిగతి ఎలా ఉందో గమనించాలన్నారు. రాబోయే రోజుల్లో ఇక్కడి నుంచే దేశాభివృద్ధికి అవసరమైన నిర్ణయాలు, ప్రణాళికలు రచించబడతాయన్నారు. ఇక తెలంగాణలో చట్టబద్ధమైన పాలన సాగుతున్నదన్నారు.బీఆర్ఎస్ ఆఫీస్‌లపై దాడులు? : కేంద్రంలోని బీఆర్ఎస్ తరహాలోనే రాష్ట్రంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. మీరు ఎక్కడికైనా వెళ్లి చూడండి. శాంతిభద్రతల సమస్య వస్తే తక్షణం జోక్యం చేసుకుని పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారని, గత ప్రభుత్వం (బీఆర్ఎస్) ఆ పని చేసి ఉండాల్సిందని ఈ సందర్భంగా మీడియాతో అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌పై బీజేపీ ఎలాంటి ఆరోపణలు చేస్తే తెలంగాణలోనూ బీఆర్ఎస్ అదేపని చేస్తోంది. బీఆర్ఎస్ నుంచి నేర్చుకోవాల్సిన అవసరం లేదు. చట్టాన్నిసమర్థంగా అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. తెలంగాణలోనూ ఇదే జరుగుతోందన్నారు.

## హర్ హర్ మహాదేవ్

(మొదటిపేజీ తరువాయి..)
అమృతం చిందినట్లు త్రివేణి సంగమం చుక్కలు చిమ్మడం ప్రారంభించాయి. వివిధ అఘోరాలకు చెందిన సాధువులు మంగళవారం మహాకుంభంలో మొదటి 'అమృత స్నాన్' తీసుకున్నారు. ఈ సందర్భంగా త్రివేణి సంగమం వద్ద జనం భారీగా తరలివచ్చారు.మహా కుంభ్‌లోని చాలా అఘోరాలకు బూడిద ధరించిన నాగ సాధువులు నాయకత్వం వహించారు. వారు తమ క్రమశిక్షణ, సాంప్రదాయ ఆయుధాలపై పట్టుతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. పెద్ద సంఖ్యలో మహిళా నాగ సన్యాసులు కూడా అమృత స్నానం అచరించారు. మహా కుంభం మొదటి ప్రధాన స్నానం సోమవారం 'పౌష్ పూర్ణిమ' సందర్భంగా జరిగింది. అయితే అఘోరాలు, హిందూ మతాల సభ్యులు మకర సంక్రాంతి రోజున వారి మొదటి స్నానం చేశారు. ప్రయాగ్‌రాజ్‌లో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి పూర్ణ కుంభం నిర్వహిస్తారు. అయితే 12 పూర్ణ కుంభాల తర్వాత 144 సంవత్సరాలకు ఒకసారి మహాకుంభం జరుగుతుందని మహానిర్వాణి అఖారాకు చెందిన మహామండలేశ్వర చేతన్‌గిరి మహారాజ్ అన్నారు. 68 మంది మహామండలేశ్వరులు, మహానిర్వాణి అఘోరాకు చెందిన వేలాది మంది సాధువులు అమృత స్నానంలో పాల్గొన్నారు. పెద్ద రథంలో ఘాట్ వద్దకు చేరుకున్న నాగ సాధువుల బృందం అనుసరించింది.నాగ సాధువులు ఈటెలు, త్రిశూలాలను ధరించి, వారి శరీరాలపై బూడిద పూసుకుని, కొన్ని గుర్రాలతో ఊరేగింపుగా రాజ స్నానానికి బయలుదేరారు. పువ్వులు, మెడలో దండ, చేతిలో త్రిశూలంతో మహాకుంభానికి ఆధ్యాత్మిక వైభవాన్ని జోడించింది.


## ఎన్నికల వేళ కేజ్రీవాల్‌కు బిగ్ షాక్...

(మొదటిపేజీ తరువాయి..)
ఆయన నిర్ణయం ఇప్పుడు తీసుకున్నారు. ఆ వెంటనే కేంద్రం కూడా విచారణకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. కాగా.. 70 శాసనసభ స్థానాలు ఉన్న ఢిల్లీలో ఫిబ్రవరి 5న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఈ క్రమంలోనే.. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసు విచారణకు కేంద్రం ఈడీకి అనుమతి ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది.అయితే.. ఢిల్లీ లిక్కర్ కేసు సూత్రదారి, కింగ్‌పిన్ ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాలే అంటూ ఆరోపణలు వచ్చాయి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ కేసు నమోదు చేసింది.. ఈ కేసులో కేజ్రీవాల్ సహా పలువురిని ఈడీ అరెస్టు చేయడంతోపాటు విచారించింది.. కాగా.. 2024 మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేసింది. ఇదే కేసులో జూన్ 26న సి.బి.ఐ కూడా రంగంలోకి దిగి అవినీతి కేసులో అరెస్టు చేసింది. చివరికి సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌కు బెయిలిచ్చింది. ఈకేసులో మనీష్ సిసోడియా 17 నెలలపాటు జైల్లో ఉన్నారు. ఇప్పుడు తాజా ఈడీ విచారణకు అనుమతి నేపథ్యంలో.. ఢిల్లీ రాజకీయాలు ఉత్కంఠగా మారాయి. మనీలాండరింగ్ కేసులో మనీష్ సిసోడియాను కూడా ఈడీ ప్రాసిక్యూట్ చేయబోతోంది.

## కత్తులు దూసిన కోళ్లు-కోట్లలో బెట్టింగ్‌లు

(మొదటిపేజీ తరువాయి..)
నిర్వహించారు. కొవ్వూరు గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల్లోనూ జోరుగా పందేలు సాగాయి. కోనసీమలోని అన్ని మండలాల్లో భారీస్థాయిలో పందేలు నిర్వహించగా కోట్లాది రూపాయలు చేతులు మారాయి. ముమ్మిడివరం మండలం మురమళ్లలో భారీ పందేలు నిర్వహించారు. ఎమ్మెల్యేల దాట్ల బుచ్చిబాబు, ఎంపీ హరీష్‌మాధుర్ పందేలు వీక్షించారు. మహిళలు, చిన్నారులు సైతం ఈ పందేలు తిలకించేందుకు తరలివచ్చారు. కోడిపందేల శిబిరాల వద్దే పేకాట, గుండాటలు జోరుగా సాగాయి.ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోనూ రెండోరోజూ కోడి పందాల జోరు కొనసాగింది. తొలిరోజును మించి రెండో రోజు కోళ్లు కత్తులు దూశాయి. పందెం రాయుళ్లు రెట్టించిన ఉత్సాహంతో పందేలు కాస్తూ సందడి చేశారు. దారులన్నీ బరులవైపే అన్నంతలా నగర వాసులంతా గ్రామాల బాట పట్టగా బరుల వద్ద కోలాహలం నెలకొంది. ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం దొరమామిడి, కంసాలికుంట, రెడ్డిగణపవరం, అంతర్వేదిగూడెం, బుట్టాయగూడెం గ్రామాల్లో జోరుగా కోడిపందాలు సాగాయి. చాట్రాయి మండలం చనుబందలో ఆరు కోడి పుంజులతో ఒకేసారి పందెం కాయగా విజేతకు బుల్లెట్ వాహనాన్ని బహుమతిగా ఇచ్చారు. దెందులూరు నియోజకవర్గం శ్రీరామవరం, దెందులూరు, పెదపాడు మండలం, పెదవేగి మండలాల్లో తీర్థాలను తలపించేలా కోడి పందాల బరులు కనిపించాయి.కాళ్ల మండలంలోని పెద అమిరం, మాలవానితిప్ప, కాళ్లకూరు, కాళ్ల, ఉండి మండలం మహదేవపట్నం, కోలమూరు, పాములపర్రు, ఎండగండి, చెరుకువాడ, ఆకివీడు మండలం ఆకివీడు ఐ.భీమవరం, దుంపగడప గ్రామాల్లో కోడి పందేలు భారీగా నిర్వహించారు.తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పందుల పందేలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెరవలి మండలం ఖండవిల్లిలోగుండాటలో డబ్బులు పోయాయని ఓ యువకుడు ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. అతడిని తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విజయవాడ పరిసర ప్రాంతాల్లో కోడిపందేలు జోరుగా సాగుతుండగా వీటిని తిలకించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి సైతం పెద్దఎత్తున తరలివస్తున్నారు. స్నేహితులు, బంధువుల ఆహ్వానం మేరకు కొందరు రాగా మరికొంత మంది కోడిపందేలను చూసి పైపందేలు కాయడానికే వచ్చి హోటళ్లలో ఉంటున్నారు. మహిళలు సైతం పందేలు తిలకించేందుకు పెద్దఎత్తున బరుల వద్దకు వస్తున్నారు. విజయవాడ శివారు ఎనికేపాడు, అంబాపురంలో జోరుగా పందేలు సాగాయి. కోట్లాది రూపాయలు చేతులు మారాయి.కంకిపాడులోనూ బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల మండలాల్లో జోరుగా కోడిపందేలతోపాటు కోతముక్క ఆటలు నిర్వహించారు. బరులు వద్ద మద్యం షాపులు ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్? జిల్లా గండేపల్లిలో కోడిపందేల బరుల వద్ద ఘర్షణ చోటుచేసుకుంది. వీరులపాడు మండలం జుజ్జూరుకు చెందిన పసుపులేటి కుమార్ తోపాటు ఆరుగురికి గాయాలయ్యాయి.

## విపత్తుపై కేరళ సర్కార్ కీలక నిర్ణయం..



**టి మీడియా,జనవరి 15,వయనాడ్ :**
కేరళలోని వయనాడ్‌లో గతేడాది సంభవించిన ఘోరవిపత్తు ఘటనపై పినరయి విజయన్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో గల్లంతైన వారిని మృతులుగా ప్రకటించాలని నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నిర్ణయంతో విపత్తులో గల్లంతైన వారి కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరుతుందని, పరిహారం అందించేందుకు సహాయపడుతుందని అభిప్రాయపడింది. మిస్ అయిన వ్యక్తుల జాబితాను పరిశీలించేందుకు రెవెన్యూ శాఖ అధికారులతో సహా స్థానిక, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. ఈ కమిటీ విపత్తులో తప్పిపోయిన వారి జాబితాను తయారు చేసి పరిశీలన కోసం జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీకి సమర్పిస్తుంది. డీడీఎమ్ఏ ఆ జాబితాను పరిశీలించి రాష్ట్ర స్థాయి కమిటీకి పంపితే.. అక్కడి నుంచి ఆ జాబితా ప్రభుత్వానికి చేరుతుంది. ఈ జాబితాలో పేర్లు ఉన్నవారిని ప్రభుత్వం మృతులుగా ప్రకటించి.. వారి బంధువులకు పరిహారం అందిస్తుంది. కాగా, గతేడాది జులై 30న వయనాడ్‌లో ఘోర ప్రకృతి విపత్తు సంభవించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు కురవడంతో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ దుర్ఘటనలో గ్రామాలకు గ్రామాలే తుడిచిపెట్టుకుపోయాయి. ఈ ఘటనలో సుమారు 263 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ప్రభుత్వ రికార్డులు చెబుతున్నాయి. మరో 35 మంది మిస్సయ్యారు.

## ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**టీ మీడియా, జనవరి 15, వనపర్తి బ్యూరో :**
ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను అందిస్తున్నామని, కాబట్టి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా, అన్ని పిహెచ్సి ల పరిధిలో ఏఎన్సి( ప్రెగ్నెన్సీ కేసులు) రిజిస్ట్రేషన్ ల సంఖ్య పెరగాలని సూచించారు. ఆశ వర్కర్లు, ప్రైవేట్ ఆస్పత్రిల నుంచి డేటా తెప్పించుకొని ఏఎన్సీ( ప్రెగ్నెన్సీ కేసులు) రిజిస్ట్రేషన్లు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఆసుపత్రిలో అత్యవసర మందులు ( ముఖ్యంగా పాము కాటు లేదా కుక్క కాటు ) సంబంధించిన నిల్వ తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహనకు సంబంధించిన వాల్ పోస్టర్లను తప్పనిసరిగా విద్యాసంస్థల్లో అంటించాలని ఆదేశించారు. జిల్లా ఆస్పత్రిలో కంటి చికిత్స సేవలు అందిస్తున్నామని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎవరైనా కంటి సమస్యలకు సంబంధించి కేసులు వస్తే పంపించాలని సూచించారు.ఈ.సమావేశంలో డిఎంహెచ్ఓ శ్రీనివాసులు, సాయినాథ్ రెడ్డి, సూపరిండెంట్ రంగారావు, పి వోలు, ఎంవోలు, ఇతర వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.